వెడత్రోవ

[కథ]

శ్రీ హారంబ బాబు

"ప్రపంచంలో స్నేహం, ప్రేమ సంపూర్ణంగా దూపుమాసి పోలేదు; నుండె పగల్చుకో నక్కరలేదు. ఇందిరా! ఆసు; కొంచె మాను. నిన్ను చూసి చాలారోజులైంది"

ఇందిర గోడ్డుప్రక్కన ఆగి విరక్తితో జవాబిచ్చింది, "వేళ చాలదు."

"నిజం, నీ వెన్నోపనులు చేయాలి. నీ జీవనసంగ్రామం, స్కూలులో నీవు చదువు చెప్పటం—తప్పించుకో, ఇందిరా! చీర కొంగు జాగ్రత్త! మెయిన్‌రోడ్డు, బస్సులు ట్రాములు మోటార్లు రంయ్యి మని వెడుతూన్నవి. నీ ఆశలన్నీ ఫలించలే దింకా—"

"ఏం చెప్ప దలచుకొన్నారో చెప్పండి త్వరగా"అంటూ 'రిస్టువాచి'వంక చూసింది.

"చెప్పదగిన విశేషా లేమీ లేవు. నిన్ను చూడగలిగాను, చాలు. కానీ, సంధ్రాలు పడుతూ వెడుతూన్నావేం? ఔను, మాస్టరీ వృత్తి మంచిది. నాలుగు డబ్బులు సంపాదించుకపోతే, స్వాతంత్ర్యం నిలుపుకోవటమెలా? స్వతంత్రంగా మెలిగే యువతివి నీవు! ఈరోజుల్లో స్వాధీనయువకుల 'డిమాండు' ఎక్కువగా? సరే, ఇందిరా! కోరిన ప్రియుని పెళ్లాడ గలిగితే నీవు స్వాధీనత కోరవుగా? నిజం, వరుడు నచ్చకపోతే కన్యలు స్వాతంత్ర్యంకోసం పోరాడుతారు. ఏమంటావు? మన యువకుల్ని పోల్చటం కష్టంసుమా! సమాజంలో త్రిచ్చి త్రిచ్చి చెతక్కపోతే వేమంబట్టి మోసపోవటం సులభం."

"మిమ్మల్ని చూస్తే ఆమాట తెలుస్తూంది"

ఇందిర నిలువలేదు. అతన్ని తెప్పించుకోటానికి 'ఫుట్‌పాతు' విడిచి రోడ్డులోనికి వచ్చింది. వెడుతూన్న బస్సు నాపి, బస్సు ఆగకముందే 'రాడ్'పట్టుకొని లోనికి వెళ్లి 'సీటు'లో కూచుంది—ఈ యువకునివలన ఈదారిని రావటం కష్టంగా నుంది. అతన్ని చూస్తే సర్వం గందరగోళం చేస్తా డని భయం. కఠినంగా జవాబివ్వాలంటే ఆమె నోట మాట రాదు. కారణం? నిరాశవలన నుండె నిరుత్సాహపడింది. అతనితో పరిచయ ముంది, రవంత ఎక్కువగానే. కానీ, ఆ పరిచయాన్ని ప్రణయంగా భావించి అతడు పెడత్రోవ త్రొక్కుతూన్నాడు మాటల్లో పనుల్లో మర్యాద గలవాడని తోడి వాళ్లలో పేరుంది. అతని హృదయంలో నుండే వాత్సల్యం ఇందిరతప్ప ఇంకవరిఱుగరు! సృగాలచాతుర్యం, సర్పకాటిల్యంతో భయంకరమైన క్రూరవనమృగం అతనిలో నుంది. "ఇందిరా! వేయిసీటులతో వెదికినా నేను కనిపించనిరోజు రాగలదు" అని అత డొకనాడన్నాడు. రహస్యం ఆమె గ్రహించింది

స్కూలు సమీపించగానే ఇందిర నిలుచుంది. కండక్టరు కేకవేశాడు, "జనానా దిగుతారు. త్వరగా నిలపాలి బస్సు."

ఇందిరనుండె కోపంతో మండింది. ఆమె జనానానా? మూఢవనితలలో ఆమె యొకతే? సాహసం చూపే యువకుల్లాగు వదునూన్న బస్సు నామె అవలీలగా ఎక్కగలదు, దిగగలదు. కానీ, ఆ సాహసం సర్వదా చూపించ దామె. కారణం? లోకు లేమంటారో? కండక్టరుకి బుద్ధి నేర్ప దలంచింది. కానీ లోకులకు జడిసి ఊరుకుందామె.

విద్య ఎంత కలిగినవూ పురుషులు స్త్రీల వలె ప్రవర్తనలో లాలిత్యం చూపించలేరు. మార్గమధ్యాన నిలిపి ఆ యువకుడు పరిహాసం చేశాడు—కండక్టరు కాతీజీగర్లును జనానా అన్నాడు—నిన్న సర్కస్యాలరు రోడ్డున వస్తూంటే యువకుడొకడు వెంబడించాడు; కుక్కవలె వెంటబడితే స్త్రీల హృదయాన్ని జయించవచ్చునని కాబోలు! వాని ఉద్దేశమేం? అలా భిక్షుకునిలా అనుసరించటమెందుకు? తను హృదయాల్లో దారుఢ్యం, స్థైర్యం లేదని స్త్రీలగుండెల్లో కూడ లేదని భావించి పురుషులు పెడత్రోవ త్రొక్కుతారు. ఒక్కొక్కప్పుడు తలంపరానంత నీచంగా ప్రవర్తింపుతారు. ఆనాడు వైశ్యోల్లెల్లా చెంత ఇంకొకడు పాడినపాట తలంచుకుంటే సిగ్గు వేస్తుంది.

ఇందిర స్కూలుకు వెళ్లేసరికి వేళ మించింది. క్లాసులో పిల్లలు గోల చేస్తూన్నారు.

బస్సు దిగి ఇందిర నడవస్తూంది ఎక్కడికి? వేలకొలది ప్రజలు వెడుతున్నారు. అతడున్నాడా? అతడిక కనిపించడు. మనోదౌర్బల్యం అతనిలో బుద్ధిహీనత, భీరుత్వం కల్పించింది.

శైల వెనకనుండి పిలిచింది, "ఇందిరా! ఎటు వెడుతూన్నావు?"

ఇందిర సమీపించి ఆమె భుజంపై చేయి వేసి "ఇంకెటు? మీ యింటికి" అని లేని ఉత్సాహం చూపించుతూ చెప్పింది. స్నేహితురాలిని చూసి ఆమె గుండె బరువు తగ్గింది.

"శైలా! రాము జ్వరం తగ్గిందా?"

"కరవంత."

"పద, చాలా రోజులై నీ పిల్లణ్ణి చూడలేదు జ్వరమని స్కూల్లో కరుణ చెప్పింది"

"కరుణ నిన్న నోమాటు వచ్చింది."

ఇద్దరు శైల యింటికివెళ్లారు. వాకిట 'కారు' ఉంది. శైలభర్త చెప్పాడు విసోదిని కొరు పంపించింది శైలను తీసుకు రమ్మని.

"ఇందిరా! పద, వెడదాం విసోదిని యింటికి."

"ఇవ్వాళ రాను."

శైల వెళ్లినతరువాత ఇందిర ఇంటికి కిక వెళ్లా లనుకుంది. ఇంటినుంచి చాలామారు వచ్చింది. ఎందుకు? శైల తనను రక్షించింది. స్నేహం, ప్రేమలో ఉండే గొప్పదనం గ్రహించేశక్తి లేక తనను నీరంగా తిరస్కరించినవాని చెంత కిలా భిక్షుకురాలికిమల్లె వెళ్లటం తగదు.

ట్రాంలో కూచుని వెడుతూంది ఇందిర. మళ్లా ఉత్తరం తలంపునకు వచ్చింది. స్కూలు విడువక, బెండా పట్టుకొని పిల్లలు కేకలువేస్తూ తిరగక, సభలలో ఎలుగెత్తి ఉపన్యాసా లివ్వక, జైలుకు వెళ్లక ఆమె స్వాధీనస్త్రీ కాదట! ఆమెలోమహోద్దేశం లేదట! ఆమె మూఢయట! పిచికియట! దాసియట! కనుక స్నేహం, ప్రేమ అనుభవించటాని కామె తగదట! స్వాతంత్ర్యమంటే ఎటుకక పెడత్రోవలో నడుస్తూన్నాడు.

బహిరంగసభ జరుగుతూంది. స్త్రీలు జెండాలు పట్టుక తిరుగుతూన్నారు. ట్రాం ఆగింది. ఇందిర దిగి సభవంక వెళ్లింది, ఎందుకో ఆలోచించక. ఉపన్యాస మివ్వమని ఎవరైనా కోరితే "మీరు పలికే భావాలన్నీ అబద్ధం. మీమనస్సుల్లోని మాట నే నెఱుగనును. మీరు నిజంగా కోరుతూంది స్వాతంత్ర్యం కాదు. నీచమైన స్వార్థంకోసం మీరు పాటుపడుతూంట! ఇది అంతా అభినయం!" అని నొక్కి చెప్పా లని నిశ్చయించుం దామె.

"ఇటు వచ్చారేం? మీటింగుకా?"

పరిచితకంఠం! ఇందిర వెను దిరిగి చూసింది. కోపంతో ముఖం ఎఱ్ఱబాఱింది; స్వరం వణకింది.

"నిన్ను చూస్తా ననుకో లేదు."

"నిన్ను కాదు, మిమ్ము."

"ఇక్కడ ప్రజలు క్రిక్కిరిసియున్నారు. అటు వెడదాం. మీతో మాటాడాలి" అని అతన్ని పిలిచింది ఇందిర.

ఇద్దరూ దూరంగా వెళ్లినతరువాత ఇందిర మళ్లా చెప్పింది.

"నే ననుకో లేదు, నిన్—మిమ్మల్ని చూడగలుగుతా నని."

"నేనూ అనుకో లేదు."

"ఈవేళ స్కూల్లో మీ ఉత్తరం చేరింది. సుధాంశుబాబూ!— ఇలా నన్న వినూనించుతా రని నే నెప్పుడూ భావించలేదు. నేను స్త్రీ వనిపించుకోనూ? ఒకరోజు మీ భావాలు వేలుగా నుండెను." ఇందిర ఎక్కువగా మాటాడదలచినకొద్దీ కొంతుక నడ్డుతూంది. ఆమెకంట నీరు కనిపించింది.

సుధాంశు కొంతసేపు పూరుకుని చెప్పాడు.

"ఇక్కడ ఎక్కువగా మాటాడటం మర్యాద కాదు. కానీ నేను మిమ్మల్ని ప్రేమించా నని తలంచారా? ఎవరినైనా ఇంతవఱకు నేను ప్రేమించలేదు."

ఇందిరను విడిచి సుధాంశు సభలోనికి వెడుతూన్నాడు.

"మా యింటివఱకు వచ్చి విడవటం—" ఇందిర మాటాడలేకపోయింది.

"సమయం చాలదు. మీ రొక్కరూ వెళ్లగలరు" అని రెండెడుగులు వేసి వెనుదిరిగి సుధాంశు చెప్పాడు.

"ఇందిరా! నీతో స్నేహం చేసాను. స్త్రీలతో స్నేహం ఆనందం కలిగించుకుంది కానీ స్నేహమంటే ప్రేమ యని పెడత్రోవ త్రొక్కుతూన్నావు!"

అతడు సభలోనికి వెళ్లాడు. ఇందిర వస్తూంది. ఏం చేస్తూందో ఆమెకు తెలియదు. ఏం ఆలోచించుతూందో తెలియదు. నడుస్తూంది.

"చీరకొంగు జాగ్రత్త, ఇందిరా! బస్సులు, ట్రాములు—"

ఇందిర వెనుదిరిగి చూసింది. ఉదయం కనిపించాడు; మళ్లా ఇక్కడ ప్రత్యక్షం!

"మర్యాద మఱచిపోయి మాటాడుతారేం?" అని ప్రశ్నించిం దామె. ఆమె కంఠస్వరంలో కోపం లేదు; ఇంకే రసమూ లేదు.

"నీ ఆశలన్నీ నెఱవేఱ లేదింకా, ప్రాణం కాపాడుకో."

"మీసలహా అవసరం లేదు."

ఇందిర మళ్లా నడిచింది; త్వరగా వెడుతూంది.

"ఇందిరా! ప్రపంచంలో స్నేహం, ప్రేమ సంపూర్ణంగా దూపుమాసిపోలేదు గుండె పగల్చుకో నక్కరలేదు."

చదరంగము

సెంటరుకౌంటరు ప్రణాళిక

చదరంగంఆట కనిపెట్టబడి బాగా వృద్ధి పొందనిరోజుల్లో తెల్లకాయ వేసిన యెత్తుకు నల్లకాయ వేసి ఊరుకొనే దట. తెల్లకాయకు మంచిదైనయెత్తు నల్లకాయకుమాత్రం ఛాదవుతుందా, అని వాళ్ల అభిప్రాయం గాబోలు. కొన్నాళ్లకు దాంట్లోని చిక్కు తెలిసి ఉంటుంది. నల్లకాయను తెల్లకాయ చంపినే యేమి చెయ్యగలం? నల్లరాజుకు మహా చెడితే? ఆట కట్టినట్లే? తిరిగి తెల్లరాజుకూడా మహా చెప్పేదుక్కానీ, తెల్లరాజును కూడా కట్టించేందుకుకానీ వీల్లేదే? ఇంకు నల్ల ఆమెదటిరోజుల్లోనే తెలిసిపోయింది—అడ్డిగా తెల్లకాయవేసిన యెత్తుల్లా వెయ్యకూడదు. తిరుగుడాటతో ప్రారంభించడమే సరియైన మందూ అని. బరా 4 ఆడగానే కొపులేని ఆరాజుబంటు మీదకు మంత్రిబంటును పంపించి మధ్యగడిమీద తిరుగుడాటతో ప్రారంభించడమే సెంటరుకౌంటరు పోనిమాత్రం. రేక్‌ఫీల్డు అనే ఇంగ్లీషు ఆటగాడు యీప్రణాళికకు అభిమాని ఆటగాడు. దీని మొదటియెత్తు లివి.

1. బ. రా 4	బ. మ 4
2. బ × బ	మ × బ.
3. గు. మ శ 3	

ఇప్పుడు మంత్రిని జరపదగిన గళ్లు మంచివి రెండే. ఒకటిమ, అనగా ఆసలు స్థానము. రెండు మవి 4 గడి. ఇంకే యితరగడికి జరిపినప్పటికీ, మంత్రిమీదకు పగవచ్చి తెల్లకాయలన్నీ ముందుకు వస్తాయి, నల్లకాయమంత్రిని ఆడుతూ ఉండాలి. తిరిగీ, యీరెండు గళ్లల్లోనూ, సాధారణంగా ఆడేది మవీ 4 గడి. ఈ గడిమీదకు వెంటనే పగ రాదు. వచ్చినప్పటికీ మంత్రి వెంటనే సురక్షితమైన మశ 2 గడికి వెళ్లవచ్చు. తర్వాత తెల్లకాయ ఆడవలసిన సరియైన యెత్తుబ. మ 4 మంత్రికటుకు దోవచెయ్యటమే కాకుండా, యీయెత్తు నల్లకాయ బ. రా 4 ఆడకుండా చేస్తూంది ఇది యెక్కువ ముఖ్యమైనది. అయినప్పటికీ నల్లకాయ 4...బరా 4.

ఆడేటట్లయితే, 5 ఎత్తులో బ × బ ఆడి మంత్రితో బంటును చంపగానే, దానిమీదకు చిన్నకాయలతో దాడి సాగించవచ్చు. గడి, గడీ నల్లమంత్రి తిరుగుడాట. తెల్లకాయలన్నీ క్రమంగా విన్యాసం చేస్తాయి. తెల్లకాయ 4. బ. మ 4 బరులు 4 గుశ 3 ఆడితే యెట్లా ఉంటుంది? దీనివల్ల నల్లమశ గు 5 ఆడటానికి వెంటనే వీలవుతోంది. కావాలంటే 4...బరా 4 ఆడటానికికూడా ఆటంక మేమీ లేదు. కనుక 4. బ. మ 4 శ్రేష్ఠమైన యెత్తు.

నల్లకాయ నాలుగో యెత్తులో వేయవగినదేది? బ. రా 3. కొలవ్యయము. పైగా మంత్రిబంటుకు దోవ మూసేస్తుంది. 4...గు ఖశ 3 ఆడితే, బంటుమీదకు వస్తుంది. సర్రాన్ని మళ్లీ జరపాలి. 4...గురాశ 3 ఉత్తమమైనది. 5 గు. రాశ 3 వల్ల రా 5 గడికి బలం చేకూరుతుంది. 5.....శగు 5 ఆడితే, తెల్లరాజు సర్రాన్ని తెరపిలో ఉంచుతుంది. మంత్రివైపు కోటకట్టడానికి ఒక కాయను తీసినట్లూ ఉంటుంది. ఇప్పుడు బ. రా ఏ 3, బ. రాగు 4 ఆడి శకటును తిరిగి వేయటానికి ప్రయత్నం చేయవచ్చు. దీనినే లాస్కరు దాడియెత్తు అంటారు. మొదటినుంచీ యెత్తులు క్రోడీకరించివేస్తే.

1. బ. రా 4	బ. మ. 4
2. బ × బ.	మ × బ
3. మగు. శ 3.	మ. మ ఏ4
4. బ. మ4.	గు. రా శ3.
5. గు. రా శ3	శ గు5
6. శ. రా2	గు. శ3
7. 0—0	0—0—0
8. శ. రా3	బ. రా4 (!)
9. గు. రా గు5	శ. రా3
10. గు × శ	బ × గు
11. శ. శ3	బ × బ
12. శ × గు	గు బ × శ
13. ఏ శ3	బ × శ
14. మ × శ బ	బ × బ†
15. ఏ × బ	శ. శ 4
16. రాజీనామా	

13 వ సమస్య

నల్లబలం



తెల్లబలం

11-వ సమస్య

దీనికి కీలకమైన యెత్తు రాశ 4 లో వున్న తెల్ల శకటును రాఏ 2 లోనికి వేయటం. (ఎస్. వేంకటరావుగారు-మదిర)

తరువాత నల్లబలం ఏయెత్తుచేసినా మరుసటి యెత్తులో తెల్లబలం కట్టించివేస్తుంది.

వారాంతం

ఆస్ట్రేలియా పార్లమెంటు ఈ నిర్ణయం చేయబడింది. ఎన్నికలు జరిగిన పిమ్మట తిరిగి కొత్త పార్లమెంటు సభ్యులనిర్గమ సెప్టెంబరు 27 న సమావేశము అవుతుంది.

* * *

అమెరికా ఆణవాశ్చ సంఖ్య హెచ్చుతున్నదని యునైటెడు స్టేట్సు వాణిజ్య కార్యదర్శి చెప్పాడు. 1910 నుంచి 28 లక్షల మంది మొగవాళ్ళు అధికసంఖ్య సాలుకు 10 వేల చొప్పున తగ్గిపోతోందని చెప్పాడు

* * *

స్పెషలు క్రిమినలు కోర్టుల ఆర్డినెన్సు క్రింద స్పెషలు కోర్టులలో మేజిస్ట్రేటులు విధించిన శిక్షలను రద్దుచేయ గోరుతూ 50 మందిపక్షాన వారిన్యాయవాదులు యీ నెల ఢిల్లీ సెషన్సు జడ్జీ కోర్టులో అపీళ్ళను దాఖలు చేశారు.

* * *

మాడంచంగ్‌కైషేకు యీ 4 న చుంకింగు వచ్చింది. ఆమెరాక చాలాహర్షాన్వితంగా ఉంచబడింది. చంగ్‌కైషేకుకూడా పరిగ్రహ వాడం ఆరోజు సంతోషం తెలియదట.

* * *

డర్బన్‌నగరంలో ఇండియన్ ఒపినియన్ పత్రికా యజమాని ఐన మహాత్మా గాంధీగారి కుమారుడు మణిలాల్ గాంధీగారి మీద 2000 పౌనులకు పరువునష్టం దావా జరుగుతూంది.

★ డోళ్లో ముచ్చట్లు ★

మనబంగారం మంచిదైతే కంసాలి ఏం చేస్తాడు? అని ధైర్యవచనం యితరులకు చెప్పుతూ ఉంటారుగాని, ఒకణ్ణి ఇంకొకడు నమ్మకాలేమ ఇది? అంతర్జాతీయ ప్రమాణపత్రాలను కూడా ఆకాశంలో గాలి పడగలుగాచేసి ఎగరవేస్తున్నారు, అక్షరాజ్యులవారు. మొన్ననీమధ్య సుభాషుచంద్రబోసు జర్మనీనుంచి జపానుకు వచ్చి జపాను లేడియోలో ఏమోమో చిత్రవిచిత్రంగా ప్రసంగించాడుట. "జపాను ప్రధానియైన టోజోగారు చెప్పేమాటలు నమ్మండి. భారతదేశానికి జపాను సామ్రాజ్యాధిపతులు స్వరాజ్యం తప్పకుండా యిస్తారు" అని అన్నాడుట. సామ్రాజ్యం కావలెనని ప్రాపులాడే సామ్రాజ్యాధిపతులు తాము జయించిన రాజ్యానికి స్వరాజ్యం ఇస్తారంటే ఎవడైనా నమ్ముతాడా! గున్నపోతు యీనిన దంటే, మూడను కట్టివేయడానికి ఎవడైనా ఉత్సాహంతో పరుగెత్తుతాడా? "జపాను వాళ్లమాట నమ్ముకండి. వాళ్లు మీకు స్వరాజ్యం ఇవ్వకుండా మిమ్మల్నిసే స్వాహా చేస్తారు" అని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అంటారు. సుభాషుబోసు మనదేశంవాడే. మనవాడే. కాని, శత్రుపక్షంలో చేరాడు. జపానువాళ్లను మనమీదకు ఉసికొల్పుతూ ఉన్నాడు. ఇంతకన్నా కొలవైపరీత్యం ఇంకొకటి ఉన్నదా? సుభాషుబోసువంటి మన ప్రముఖులందరూ బంగారంవంటి భారతదేశాన్ని భద్రంగా కాపాడుకోవాలి గాని, ఇతరుల మాటలు నమ్మి తిరిగితే, ఇతరుల పాదతీర్థంవల్ల మనం తరిస్తామా? స్వరాజ్యం అనేది ఇంకొకళ్లు యిస్తారా? మనకు యీ అజ్ఞానం అనే ముడి వీడిపోతేనే గాని ముక్తిరాదు. స్వరాజ్యమనేది స్వయం పాకం లాపన ఎవడో యిస్తాడనే భ్రమ మనకుపోతే, జపానువాళ్లూ మోసంచేయలేడు జర్మనీవాళ్లూ మోసం చేయలేడు. మన దేశాన్ని మనమే రక్షించుకోవాలి అనే దేశభక్తి మనలో పూర్తిగా పదార్థవన్నె సువర్ణచ్ఛాయతో స్వచ్ఛంగా ప్రకాశిస్తూ ఉంటే, మనబంగారు మంచిదైతే, కంసాలి గాని, కంసారిగాని ఎటువంటి ధీశాలిగాని ఏమీ చెయ్యలేడు. ఎన్నిమాయ మాటలు చెప్పినా, ఎన్నిమచ్చుమంగులు చల్లినా, ఎన్నికనకట్టువిద్యలు, హస్తలాఘవాలు, ఇంద్రజాల మహేంద్రజాలములు మనమీద వాళ్లు ప్రయోగించినా, ప్రయోజనం ఉండదు. వారికి మనజనం నీరాజనం సమర్పించి స్వాగత మివ్వరు. "కనికల్ల, నిజము తెలిసిన మనుజుడెపో, నీతిపరుడు" అనేమాట నిజమే కాని, నిజం తెలిసికొనడమే అసలైన వ్యాపకట్టం. సోషలిజం చాలామంచిదంటాడొకడు. కమ్యూనిజం మంచిదంటాడు కొకడు ఇంపీరియలిజం మంచిదంటారు మరొకరు. ఫాసిజం, నాజీజంకంటే మంచిది కొకటి లేదంటారు అక్షపక్షులు-ఇందులో నిజం ఏది? "సోషలిజం, కమ్యూనిజం కంటె, నిజం" ఏకో గ్రహించి అనుసరించడమే ఉత్తమం అంటారు మహాత్ములు. అదే సత్యమార్గం. అదే అహింసామార్గం.

కాని, యీయుగంలో అటువంటి సత్యకాలపు మానవుడు చెప్పేమాటలు చెవికెక్కుతాయా? ఇది సత్యయుగంకాదు. ఇది కలియుగం - ఇది కలితీయుగం. అందుకనే "కలౌవర్ణసంకరః" అన్నారు. ఇదికేవలం సత్యయుగమూ కాదు. కేవలం అసత్యయుగమూకాదు. ఇది హింసాప్రపంచమూ కాదు. అహింసా ప్రపంచమూకాదు. ఒక్క యుగంలోనే అక్కడ హిట్లరు, ఇక్కడ గాంధీ ఉద్భవించారు. కలియుగంలో ఉద్భవించిన యుగ్మం యీరెండుమూర్తులున్నూ - ఇది కల్పాంతమో కల్పారంభమో తెలియడం లేదు. యుగసంధిగాఉంది. కేవలం సంకరయుగంగాఉంది.

మామిండిలూరులోని శంకరవిలాస్ కాఫీహోటలు మీదకూడా అయ్యగారు తగిలించిన బల్లమీద "సంకరవిలాస్" అని స్పష్టంగా వ్రాయించి తగిలించాడు. "ఇదేమి బయ్యా? "శంకర" అనే స్వచ్ఛమైన పేరును "సంకర" అని మార్చివేశావుకే!" అని నిన్న నొకవిద్వాన్ గారు "మానీ మంబుసు వ్రాపుమన్ సమరుచుమన్ భాషింపుమన్" కాఫీపానీయానికి అనుపానంగా సంభాషణ సాగించాడు. శంకరయ్యగారు తాపుర పరబ్రహ్మం వారించడం నాగించారు. పరబ్రహ్మం తెనుగుసాహిత్యంలో కొంత మునిగి తేలినవాడే - భాషలకు ఉండే అపభ్రంశాలు, అంటుకాడ్యాలు అన్నీ కాఫీహోటలుకు వస్తూపోతూఉండే "సంకినుల సన్నిధి నిండుక బోధశాలియై" తెలిసికొన్నవాడేగాని, తెలుగు తెగుళ్లు తెలియని తెలివి ఇక్కడ వచ్చాడు కాదు. "భాష" అని సంస్కృతంలో అంటే, "భాస" అని తెలుగులో ఎందుకు వ్రాస్తారు? అన్నాడు. "వశము" అని సంస్కృతంలో ఉంటే, "కైవసము" అని తెలుగులో వ్రాస్తారేం? అన్నాడు. "సింహము" అని స్వచ్ఛంగా సంస్కృతంలోఉంటే "సింగము" అని తెలుగులో వ్రాయడం ఎందుచేత? మీరు తెలుగులో చేసిన మార్పులన్నీ దివ్యమైనవా? ఆయన "శంకరవిలాస్" అనేమాట "సంకరవిలాస్" అని వ్రాస్తే తప్పు అయిందా? "సంగరవిలాస్" అని వ్రాయరలసింది "సంగరవిలాస్" అని వ్రాస్తే మీరంతా ఆ యువతో యుద్ధానికి వసారని వ్రాయడం మానకున్నాడు. ఈ మహాసంగ్రామ కాలంలో "సంగరవిలాస్" అని వ్రాస్తే ఎంతో బాగుండేదేమో. అయినా కాఫీహోటలును "సంకరవిలాస్" అంటే తప్పేమిటి? వర్ణాంతర వివాహాలు జరగాలనీ, మీరంతా బోధిస్తూ ఉంటే, కాఫీహోటలులో జరిగేది అంతా మీరుకోరి సంస్కరణమేగాని ఇంకొకటి కాదు. వర్ణసంకరమే-వర్ణసంస్కరణం అక్షరాలు తారుమారు కావడంకూడా వర్ణసంకరమే. శంకరాచార్యులంతవాడు చేసినపని ఏమిటి? బౌద్ధమతం ఖండిస్తానని బయలుదేరి ఆయన బోధించినదంతా ఏమిటి? ఇదంతా మిగ్గ అన్నాడు, ఆఖరుకు ఆశంకరుడే ప్రచ్ఛన్నబౌద్ధుడు అనిపించుకొన్నాడు. ఆయన అద్వైతంలో బౌద్ధమతం కలిసి సంకరమతం అయింది—అదే శంకరమతం. స్వచ్ఛమైన అచ్చతెనుగులోనే, కత్తీలేని తెనుగులోనే, కావ్యాలు వ్రాస్తామని ప్రతిజ్ఞచేసి కంకణం ధరించిన ఒకకవి తన గ్రంథానికి అచ్చతెనుగులో నామకరణం చేయకుండా సంస్కృతపదాంతో, గాంభీర్యంగా, "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నిరర్థకోపాఖ్యానం" అని పేరు పెట్టడం ఎందుకు? "శుద్ధాంధ్రం అభిమానం ఇదేనా? అల్లసాని పెద్దన్నగారు ఏం చెప్పారు? "అచ్చతెన్గు లీకీతిగ సంస్కృతంబు పదరించిపట్టున" చాలా అందంగా ఉంటుందని చెప్పారు. తెనుగున్నూ సంస్కృతమున్నూ కలిసిన సంకరభాష బాగుంటదన్నాడు. భాషాలంకారం కోసం యీ సంకరం ఉండాలి అన్నారు. భావంలో సంకరం లేకపోతే, కేవలం సంకరభాషగా కటువుగా ఉంటుంది. మనభావంలోనే సంకరం ఉంటే భాషలో ఉండితీరాలి— "శశాంకుని అంకమందున్న పంకము ఏమిటి?" అని ఒకకవి శంకించాడు. శశాంకుడంటే ఏమిటి? పండెలును ఒకిలో కలవాడు అనగా చంద్రుడు అని అర్థం. వాని అంకమందున్నది పండెలనే సంగతి తెలిసికశంకాంకుడనే పేరు ప్రయోగించాడు. కానివానిఒడిలో ఉన్నది బురదఅనిన్నీ, ఆచంద్రుడు క్షీరసాగరంలో నుంచి ఉద్భవించినప్పుడు ఆబురదఅంటుకొని ఉంటుందనిన్నీ చమత్కారంగా ఏదో చెప్పబోయినాడు. చంద్రునియందు ఉన్నదికుందేలో, బురదయున్నో తెలియకుండా, పద్యంలోని భావాలన్నీ నానాసంకరం చేశాడు. "వల్లవంశ పయఃపారావార రాకాసుధాకరా" అని ఒకకవీశ్వరుడు ఒక్కటే సమాసం విసిరివారేశాడు. కాని "చల్లావంశము నెడి పాలసముద్రంలో పుట్టినపున్నమ చంద్రుడా" అని ప్రాయుడెంపల్ల ఆ చల్లావంశం పాలసముద్రం అవుతుందా? యీ చల్లవల్ల పాలు విరిగిపోయి, ఇంకా పాలసముద్రం అనేది నామరూపాలతో ఉంటుందా? ఏదోభావం ఏదోభాష సంకరంగా పోతూ ఉండే సాహిత్యంలో యీ సంకరభాషా విలాసములతో "సంకరవిలాస్" అంటే వచ్చినతప్పేమిటి? ఇదివరకు పల్లెవాళ్లని పిలువబడుతున్నవాళ్లు వహ్నికుల క్షత్రియులైతే, సమాజంమీద తిరగడం మానివేస్తారా? నీళ్లమీద తిరుగుతున్న అగ్నికుల క్షత్రియుల లోని అగ్ని అంతా చల్లారిపోతుందా? పేరులో ఏముందండీ? ఏది మారినా "సంకరవిలాస్"గానే ఉంది. కొంతకాలంకిందట వింతలూరులో రాజ్యలక్ష్మమ్మగారికి కుమారైకలిగితే, "స్వరాజ్యలక్ష్మి" అని పేరు పెట్టారు. ఆపిల్లనేఅందరూ "స్వరాజ్యం" "స్వరాజ్యం" అంటారు. ఆ రోజుల్లో చాలమందికి ఆడపిల్లలు పుట్టితే స్వరాజ్యమని పేరు పెట్టుకొన్నారు. ఆ రోజుల్లోనే రామేశంగారు సర్కారు ఉద్యోగి కావడంచేత కాంగ్రెసువాళ్లందరికీ పోటీగా తనకు కొడుకుపుట్టితే "అధినివేశం" అని పేరు పెట్టుకొన్నాడు. భారతదేశానికి సంపూర్ణస్వరాజ్యం అక్కరలేదనిన్నీ, అధినివేశ ప్రతిపత్తి ఇస్తే చాలునిన్నీ ఆయన మతం. అందుకనే రామేశంగారి కొడుకు పేరు అధినివేశం. మొన్న నీమధ్యనే వింతలూరులో స్వరాజ్యాన్ని అధినివేశాని కిచ్చి వివాహం చేశారు. ఈదంపతులకు కలిగే సంతానం ఏమిటోనూ చూడాలి. ఏదైనా, యీసంగ్రామం అయిన తర్వాతనే సంతానంకలగడం గాని, నామకరణం చెయ్యడం గాని జరుగుతుంది అని వాళ్ల జాతకంలోనే ఉంది.

భావసంచారి

జ్వరమునకు మూలకారణము

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్పాస్, చల్లి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యిని అని అనగనేల సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరే లేదు. హిందూదేశమందంతటను ఖ్యాతిగాంచినది. జనులు అన్నిచోట్ల దొరుకును.

పెద్ద డబ్బి 12 అణా చిన్న డబ్బి 2½ అణా

పిళ్లై కెమికల్ వర్క్సు, గుంతకల్.

వామన్ గోపాల్ గారి

ఆయోడైజ్డు

పరసపరిల్లా

రక్తమునుపరిశుభ్రపరచు

దివ్యౌషధము.

Dr. Gowtamarao Kesheo & Son., Thakurdwar BOMBAY 2.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7. Thambu Chetty St., Madras.